## చట్టాల రూపకల్పనను గవర్నర్లు అడ్డుకోలేరు

'కేరళ వర్సెస్ గవర్నర్' కేసులో సుప్రీంకోర్టు
> 7




మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA






శనివారం SATURDAY 25.11.2023 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 16+16/12 Pages: 16 +16/12 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 170 ‖ వెల (Price) రూ.6.50 | త్రయోదశి

సూర్యోదయం: 6-26, సూర్యాస్తమయం: 5-39. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం శరద్ రుతువు కార్తిక మాసం శుక్ల పక్షం తిథి: త్రయోదశి సాయంత్రం 5-22 వరకు. నక్షత్రం: అశ్విని పగలు 2-55 వరకు. వర్జ్యం: ఉదయం 11-07 నుంచి పగలు 12-39 వరకు, పునర్ వర్జ్యం: రాత్రి 12-11 నుంచి రాత్రి 1-45 వరకు. రాహుకాలం: ఉదయం 9-15 నుంచి ఉదయం 10-38 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 6-27 నుంచి ఉదయం 7-11 వరకు. అమృతకాలం: ఉదయం 8-03 నుంచి ఉదయం 9-34 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


# ఓటమి బాటలో కాంగ్రెస్ ముఖ్యులు

- కేసీఆర్ భూపాలపల్లి సభలో.. వానలోనూ చెదరని అభిమానం



శుక్రవారం భూపాలపల్లి నియోజకవర్గ కేంద్రంలో బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో జోరుగా వాన పడుతున్నప్పటికీ కదలకుండా కుర్చీలను అడ్డుపెట్టుకొని, ఛత్రీలు పట్టుకొని, దుస్తులు కప్పుకొని మరీ కేసీఆర్ ప్రసంగాన్ని వింటున్న ప్రజలు

ఖర్గే, రాహుల్, ప్రియాంక సభలకు జనం కరువు

వెలవెలబోతున్న కాంగ్రెస్ ఎన్నికల ప్రచార సభలు

పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి సభల పరిస్థితి మరీ దారుణం

ఖాళీ కుర్చీలతో కాంగ్రెస్ నేతల్లో టెన్షన్ టెన్షన్

పోలింగ్‌కు ముందే ఓటమిని చూస్తున్నామని ఆవేదన

కిక్కిరిస్తున్న బీఆర్ఎస్ సభలు.. రాష్ట్రమంతా ధూంధాం

హైదరాబాద్, నవంబర్ 24 (నమస్తే తెలంగాణ): మొన్న ఖర్గే సభ వెల వెల.. నిన్న రేవంత్ సభ ఖాళీ.. నేడు ప్రియాంక సభ కళావిహీనం.. పైన పటారం లోన లొటారం. నియోజకవర్గాల్ని దాటి బయటకు రాలేని స్థితిలో పార్టీ ముఖ్యనేతలు.. కనిపించని ప్లానింగ్.. విఫలమవుతున్న టైమింగ్.. ఇదీ కాంగ్రెస్ ప్రచార సరళి. మరో నాలుగు రోజుల్లో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ముగియనుండగా.. కాంగ్రెస్ ఇప్పటికీ ప్రజలను చేరలేకపోయింది. ఇరుకు ప్రదేశాల్లో ఐదారువేల కుర్చీలు వేసి, ఇతర ప్రాంతాల జనాన్ని తరలించి, కిక్కిరిసినట్టు చూపిద్దామనుకొన్న ఆ పార్టీ ప్లాన్ కూడా ఫెయిలైంది. ప్రధాన వక్తలు ప్రసంగించే సమయంలోనూ ఆమాత్రం కుర్చీలు కూడా నిండకుండా, వచ్చిన కొద్దిమంది జనం కూడా మధ్యలోనే వెళ్లిపోతుండటం కాంగ్రెస్ పార్టీ రేపటి ఓటమికి నేటి శకునంలా కనిపిస్తున్నది. సోషల్‌మీడియాలో కనిపిస్తున్నట్టుగా క్షేత్రస్థాయిలో గాలి లేదు.. ధూళి లేదు.. అంతా తుస్సేనని > 5వ పేజీలో

- ప్రియాంక హుస్నాబాద్ సభలో.. కుర్చీలైనా నిండని అవమానం



కాంగ్రెస్ ఎంపీల ఫోరం మాజీ అధ్యక్షుడు పొన్నం ప్రభాకర్ పోటీ చేస్తున్న హుస్నాబాద్ నియోజకవర్గంలో శుక్రవారం కాంగ్రెస్ నిర్వహించిన సభలో ఆ పార్టీ జాతీయ నేత ప్రియాంక గాంధీ ప్రసంగిస్తున్నప్పుడు హాజరైన జనం ఇంతే

# రైతుబంధుకు లైన్ క్లియర్

కేంద్ర ఎన్నికల సంఘం అనుమతి

ఫలించిన బీఆర్ఎస్ ప్రభుత్వ కృషి

సాఫీగా అందరికీ పెట్టుబడి సాయం

కాంగ్రెస్ కుట్ర రాజకీయం పటాపంచలు

29, 30 తేదీల్లో ఇవ్వొద్దని కమిషన్ షరతు

నేడు, రేపు, ఎల్లుండి బ్యాంకులకు సెలవులు

మంగళవారం నుంచి పంపిణీకి చర్యలు

గతంలోలాగే ప్రతి రైతుకూ రైతుబంధు

**ఉద్యోగుల డీఏకూ ఈసీ అనుమతించాలి**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విజ్ఞప్తి



**ఇప్పటి వరకు రైతుబంధు సాయం వివరాలు**

మొత్తం సీజన్లు **11**

పంపిణీ చేసిన మొత్తం **రూ. 72,817 కోట్లు**

లబ్ధి పొందిన రైతులు **65 లక్షలు**
> 5

# హోమ్‌లోన్ వడ్డీ భారం సర్కారుదే

కేసీఆర్ భరోసా !




శుక్రవారం మెట్రో రైల్లో ప్రయాణికులతో ముచ్చటిస్తున్న మంత్రి కేటీఆర్

వారసత్వంగా మనకు లభించిన హైదరాబాద్‌ను కాపాడుకొంటూనే, కొత్తగా వస్తున్న సాంకేతిక నైపుణ్యాన్ని అందిపుచ్చుకుంటూ భవిష్యత్తు తరాలకు మెరుగైన హైదరాబాద్‌ను ఇవ్వాలన్నది బీఆర్ఎస్ ఉద్దేశం. వచ్చే టర్మ్‌లో బృహత్ ప్రణాళికలను అమలు చేయబోతున్నాం. హౌజ్ ఫర్ ఆల్ లక్ష్యంగా గృహలక్ష్మి, డబుల్ బెడ్‌రూం తోపాటు హోమ్ లోన్‌తో ఇల్లు కొనుక్కునే వారి కోసం కొత్త స్కీం తీసుకొస్తాం.. వడ్డీ భారం ప్రభుత్వమే భరిస్తుంది. - మంత్రి కేటీఆర్

## ఆ దిశగా కొత్త పథకాన్ని తీసుకొస్తాం: కేటీఆర్

**అందరికీ ఇల్లు.. నిరక్షరాస్యత నిల్**

**వచ్చే దఫాలో ఇవే బీఆర్ఎస్ ప్రాథమ్యాలు**

హైదరాబాద్‌లో నిరంతరాయంగా తాగునీరు

ఏపీతో లింక్‌చేసి ర్యాపిడ్ రైల్ ట్రాన్సిట్ సిస్టం

పదేండ్లలోగా 415 కిలోమీటర్లకు మెట్రో విస్తరణ

ఓఆర్ఆర్-ఆర్ఆర్ఆర్ మధ్యలో శాటిలైట్ టౌన్‌షిప్‌లు

2036 నాటికి ఒలింపిక్స్‌కు ఆతిథ్యమిచ్చే స్థాయికి..

రియల్ ఎస్టేట్ సమ్మిట్‌లో మంత్రి కేటీఆర్

హైదరాబాద్ సిటీబ్యూరో, నవంబర్ 24 (నమస్తే తెలంగాణ): తొమ్మిదిన్నరేండ్ల బీఆర్ఎస్ పాలనలో విద్యుత్తు, సాగు, తాగునీటి సమస్యను పూర్తిగా పరిష్కరించామని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తెలిపారు. వచ్చే టర్మ్‌లో రెండు అంశాలకు అధిక ప్రాధాన్యం ఇవ్వనున్నట్టు చెప్పారు. రాష్ట్రంలో పక్కా ఇల్లు లేని కుటుంబం ఉండకూడదని, ప్రతి > 3వ పేజీలో



## గుజరాత్‌లో దళితుడిపై దాష్టీకం

చేసిన పనికి జీతం అడిగినందుకు చితకబాదిన ఆరుగురు

నోట్లో యజమానురాలి చెప్పులు కుక్కి.. క్షమాపణ చెప్పించారు!

మళ్లీ ఫ్యాక్టరీ పరిసరాల్లో కనిపిస్తే చంపేస్తామంటూ బెదిరింపులు

తాను చోరీకి వచ్చానని బాధితుడితోనే చెప్పించి వీడియో

ప్రధాని సొంత రాష్ట్రంలో దళితులపై పెరిగిపోతున్న దాడులు
> 7

## జేఈఈ అడ్వాన్స్‌డ్ మే 26న

మే 6 వరకు ఫీజు చెల్లించే అవకాశం

ఐఐటీ మద్రాస్‌కు నిర్వహణ బాధ్యతలు
> 8






# ధరణి రద్దుతో సాగు ధ్వంసం

రైతుబతుకు ఆగమే

## సంస్కరణలకు నీళ్లు.. రైతన్నలకు కన్నీళ్లు

రైతుబంధుకు రాం రాం.. పంట కొనుగోళ్లు బంద్

అందదు సాయం.. సంక్షోభంలో వ్యవసాయం

ఎరువులు, విత్తనాల కోసం క్యూలు, కొట్లాటలు

గెట్టు పంచాయితీలతో కోర్టులచుట్టూ తిరుగుడే

మళ్లీ పాత రాతకాలం.. భూరికార్డులు అస్తవ్యస్తం

కాంగ్రెస్‌కు ఓటేస్తే అన్నదాత బతుకు ఆగం

రాష్ట్రంలో పండుగైన వ్యవసాయం మళ్లీ విధ్వంసం కావాల్నా? పంటపంటకూ వచ్చే రైతుబంధు సాయం ఆగిపోవాల్నా? పండించిన పంటను కొనేవాళ్లు లేక మార్కెట్లలో తెగనమ్ముకోవాల్నా? ఎరువులు, విత్తనాల కోసం మళ్లా పోలీస్‌స్టేషన్ల ముందు క్యూ కట్టాల్నా? లాఠీ దెబ్బలు తినాల్నా? భూ పంచాయితీలతో ఎవుసం పడావు పెట్టి కోర్టుల చుట్టూ తిరగాల్నా?.. కాంగ్రెస్ చెప్తున్నట్టుగా ధరణిని రద్దు చేస్తే ఇవే మళ్లీ మనముందుకొస్తాయి. భయంకరమైన పాత రోజులు మళ్లీ వస్తాయి. వ్యవసాయం ధ్వంసమై.. రైతుకు కానికాలం దాపురిస్తుంది. > IV

### కాంగ్రెస్‌కు ఓటేస్తే ఏమైతది?

- కాంగ్రెస్ వస్తే ధరణి రద్దు చేస్తారు. భూ రికార్డుల వ్యవస్థ అస్తవ్యస్థం అవుతుంది.
- ధరణి రద్దు చివరకు వ్యవసాయరంగంలో విధ్వంసానికి దారితీస్తుంది.
- కొనుగోలు కేంద్రాలు మూతపడతాయి. పంటను అమ్ముకొనేందుకు దళారులచుట్టూ తిరుగకతప్పదు.
- ప్రభుత్వం వద్ద భూముల, రైతుల, పంట విస్తీర్ణం వివరాలు ఉండవు. సమాచారం లేదన్న సాకుతో అన్ని సంక్షేమ పథకాలను నిలిపివేస్తారు.
- ధరణిని రద్దు చేసిన మరుక్షణమే రైతుబంధు రద్దవుతుంది. రైతుల అకౌంట్లలో డబ్బుల జమ నిలిచిపోతుంది. రైతుబీమాకూ మంగళం పాడతారు.
- ఒకవేళ ఏదోరూపంలో రైతుబీమాను అమలు చేసినా డెత్ సర్టిఫికెట్ల కోసం ఆఫీసుల చుట్టూ తిప్పతారు. కమీషన్లు కాజేస్తారు.
- ధరణి రద్దుతో పంట విస్తీర్ణం లెక్కలు అందుబాటులో ఉండవు. ఎరువులు, విత్తనాలు సకాలంలో సరఫరా చేయలేని స్థితి ఏర్పడుతుంది. మళ్లీ క్యూలైన్లు, లాఠీదెబ్బలు నిత్యకృత్యమవుతాయి.
- గెట్టు పంచాయితీలు, భూ తగాదాలు పెరుగుతాయి. ఠాణాలు, కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుంది.


